విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, ఆదివారం 24, మార్చి 2024

భగత్‌సింగ్ ఆశయాలను సాధిద్దాం

ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు జాన్సన్ బాబు

నివాళులర్పిస్తున్న జాన్సన్‌బాబు,నాయకులు

విశాలాంధ్ర-జేఎన్టీయూఏ: స్వాతంత్ర సమరయోధులు, విప్లవ యువ కిశోరులు భగత్ సింగ్,రాజ్ గురు, సుఖ్‌దేవ్‌ల ఆశయాలను అనుసరిద్దామని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు జాన్సన్ బాబు పేర్కొన్నారు. శనివారం 93వ వర్ధంతిని నీలం రాజశేఖర్రెడ్డి భవనంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆనంద్ కుమార్ సంతోష్ కుమార్ ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రమణయ్య కుళాయి స్వామి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ. అతి చిన్న వయసులో దేశ సంపూర్ణ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన రియల్ హీరోలని కొనియాడారు, నాడు స్వేచ్ఛ స్వాతంత్రం, ప్రజాస్వామ్యం, లౌకికవాద పరిరక్షణ కొరకు అనేకమంది ప్రాణ త్యాగాలు చేసిన వారిలో భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్‌లని గుర్తు చేసుకున్నారు, నేడు కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ నరేంద్ర మోడీ కేంద్ర ప్రభుత్వం వారి రాజకీయ స్వలాభం కోసం కులాలకు, మతాలకు మధ్య చిచ్చు పెడుతూ పబ్బం గడుపుతున్నారని అన్నారు. యువత భవిష్యత్ తరాల కోసం నాడు స్వాతంత్రోద్యమంలో తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడిన మహనీయులు చరిత్ర కలిగిన దేశం మనది అన్నారు. భగత్ సింగ్ నేషనల్ ఎంప్లాయిమెంట్ గ్యారంటీ యాక్ట్ అమలు చేయాలని డిమాండ్ చేశారు కార్యక్రమంలో ఏఐటీయూసీ నగర కార్యదర్శి కృష్ణుడు, ఏఐఎస్ఎఫ్జిల్లా, ఉపాధ్య క్షుడు వంశీ, నగర అధ్యక్ష, కార్యదర్శులు మంజునాథ్, ఉమా మహేష్, ఏఐవైఎఫ్ నగర కార్యదర్శి మోహన్, ఏఐఎస్ఎఫ్ నాయకులు చందు హరిక్రిష్ణ ఆనంద్ ఆనంద్‌కుమార్ హర్ష పవన్ సమీర్ అశోక్ హర్ష పాల్గొన్నారు.

జర్నలిస్టుల హక్కుల సాధనకు ఉద్యమిస్తాం

విశాలాంధ్ర-అనంతపురం వైద్యం: భగత్ సింగ్ అమరత్వాన్ని స్మరించు కుంటూ ఆయన స్ఫూర్తితో జర్నలిస్టుల హక్కుల కోసం ఉద్యమిస్తామని ఏపీయూడబ్ల్యూజే జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ మహమ్మద్ అయుబ్ పిలుపు నిచ్చారు. శనివారం ప్రెస్‌క్లబ్‌లో భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం జర్నలిస్టుల సమస్యలపై చిత్రపటానికి వినతిపత్రం ఇచ్చారు. జర్నలిస్టులు, మీడియా సంస్థల భద్రత కోసం ప్రత్యేక రక్షణ చట్టంను రూపొందించాలన్నారు. ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టడానికి జర్నలిస్టులకు స్వేచ్ఛ చాలా ముఖ్యమేందన్నారు. కానీ ఆ స్వేచ్ఛ అంతకంతకూ దెబ్బతింటోందని ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్టుల భద్రత, రక్షణ, మీడియా స్వేచ్ఛ కోసం ప్రభుత్వం వెంటనే ప్రత్యేక చట్టాన్ని తీసుకురావాలి అన్నారు. ఎన్నికలలో మీ అజెండాలో వాటిని చేర్చవలసిందిగా కోరారు. కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు మార్కండేయులు, నాగభూషణం, చలపతి, శ్రీరాములు కేపీకుమార్, చౌడప్ప, రాజా హెరాన్సూర్, అక్కులప్ప పాల్గొన్నారు.

భగత్‌సింగ్‌కు ఘన నివాళులు..

విశాలాంధ్ర-ఉరవకొండ: బ్రిటీష్ బాని సత్వ పాలన నుండి భారతదేశ దాస్య శృంఖలాలను తెంచడానికి 23 ఏళ్ల వయస్సులోనే ఉరికంబాన్ని ముద్దాడిన విప్లవ వీరుడు భగత్ సింగ్ మరియు రాజ్ గురు, సుక్కు దేవ్ 93వ వర్ధంతి సందర్భంగా ఏఐఎస్ఎఫ్ ఉరవకొండ కమిటీ ఆధ్వర్యంలో శనివారం స్థానిక బీసీ బాలుర వసతి గృహంలో భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ ఉరవకొండ తాలూకా అధ్యక్షుడు హారున్‌రషీద్, మారుతి, కార్తీక్, సుధీర్ పాల్గొన్నారు.

విద్యాశాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర-జేఎన్టీయూఏ : అనంతపురం సునీతానగర్‌లో ఉన్న అంగన్వాడి కేంద్రం 8ను విద్యాశాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ ప్రవీణ్ ప్రకాష్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేపట్టారు. సెంటర్‌లో చిన్నారులకు అందిస్తున్న పౌష్టికాహారం, పాలు, గుడ్లు, బాలామృతం అందిస్తున్న వివరాలను పరిశీలించారు. అనంతరం అనంతపురం పట్టణంలో కేఎస్ఆర్ గవర్నమెంట్ గర్ల్స్ హైస్కూల్లో డీఈఓ ఆఫీస్ ఎండిఎం ఏడీ, గత ఇంచార్జ్ డిఇఓ వి.నాగరాజు ప్రోటోకాల్ నిబంధనలను అనుసరించక పోవడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. అక్కడి నుండి పదో తరగతి పరీక్షలు రాస్తున్న అంధ విద్యార్థులు 13 మంది (రాప్తాడులో హైస్కూల్)లో పరీక్ష ఏ విధంగా రాస్తున్నారని తెలుసుకున్నారు. మోడల్ స్కూల్‌ను అనుసరిస్తున్న నిబంధనలను పరిశీలించారు. ఎంపీడీవో కార్యాలయంలో వీడియో కాన్ఫరెన్స్‌లో అధికా రులతో సమీక్షించారు. కమిషనర్‌తో జిల్లా విద్యాశాఖ అధికారిణి బి.వరలక్ష్మి, ఐసీడీ ఎస్ పీడీ శ్రీదేవి పాల్గొన్నారు.

అధ్యాపకుల్లో ఆందోళన..

ఏ పాఠశాలకు కమిషనర్ వస్తారని భయాందోళన.. ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘిస్తున్న అధ్యాపకులపై విద్యాశాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ ప్రవీణ్ ప్రకాష్ కొరడా జలపించడంతో.. అధ్యాపకుల్లోనూ భయాందోళన నెలకొన్నది. విద్య బోధన విధానం, రికార్డులను , పరీక్షల మూల్యాంకన, సమయపాలన మొదలైన వాటిపై కమిషనర్ ఏ పాఠశాలను సందర్శిస్తారు. ఎటువంటి ప్రశ్నలు కురిపిస్తారు.. వాటికి సమాధానాలు ఎలా చెప్పాలో ముందస్తుగా అధ్యాపకులు అన్వేషణ లో సన్నతగా ఉంటూ.. మా పాఠశాలలకు ఈరోజు రాలేదు మేము ఊపిరి పీల్చుకున్నాం అన్నట్టుగా అధ్యాపకులు అనుకున్నటం చర్చనీయ అంశంగా మారింది. నిబంధనలు అనుసరిస్తున్నప్పుడు ఎవరికీ భయపడాల్సిన అవసరం ఉండదు కానీ అధ్యాపకుల్లో కమిషనర్ అంటేనే ప్రభుత్వ నిబంధనలను నిక్కచ్చిగా ప్రశ్నిస్తూ ఉండటం పట్ల అధ్యాపకులలో ఒకింత తమ తప్పిదాలను ఎక్కడ పసిగడతారో అని.. లోపాలను ప్రశ్నిస్తారన్న ఆందోళన నెలకొన్నది.

రైతన్నలకు నష్టపరిహారం అందజేత

విశాలాంధ్ర-డి.హీరేహాళ్: మండలంలోని చెర్లోపల్లి గ్రామంలో గతకొద్ది రోజుల క్రితం ప్రమాదవశాత్తు గడ్డివాములు కాలిపోవడంతో నష్టపోయిన రైతులకు తన సొంత నిధులు రూ.60 వేలతో రాయదుర్గం ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి నష్టపరిహారం అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం తరపున ఉన్నతాధికారులతో మాట్లాడి నష్టపరిహారాన్ని అందించే విధంగా కృషి చేస్తానని రైతులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండలం కన్వీనర్ వన్నూరుస్వామి, వైసీపీ జిల్లా ఉపాధ్యక్షుడు రాళ్లతిమ్మారెడ్డి, సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి, కల్యం సురేష్, మండల ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు వైసీపీ కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ

- విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు
- కమిషనర్ వై.మేఘ స్వరూప్,ఐ.ఏ.ఎస్

విశాలాంధ్ర-అనంతపురం వైద్యం : అనంతపురం నగరపాలక సంస్థ పరిధిలోని విద్యుత్ నగర్ రోడ్డు, ఆదర్శ నగర్,శారదా నగర్, ఆర్.టిఓ ఆఫీస్ రోడ్డు, జేఎన్టీయూ రోడ్డు, విజయనగర కాలనీ తదితర ప్రాంతాలలో ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మునిసిపల్ కమిషనర్ మాట్లాడుతూ... చాలా ప్రదేశాలలో పారిశుద్యం మెరుగుపర చాలని, ప్రధాన రహదారులు, రోడ్లపై చెత్త కనిపించకూడదని, పారిశుధ్య పనుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని సిబ్బందిని హెచ్చరించారు. హమాలీ కాలనీ నందు ఖాళీ ప్రదేశాల్లో ఎక్కువ చెత్త పడి ఉండటం గమనించి ఇకపై అక్కడ చెత్తను వేయకుండా చర్యలు చేపట్టాలని, అలాగే చెత్తని ఎప్పటికప్పుడు తొలిగించేలా ఏర్పాటు చేయాలనీ సంబంధిత పారిశుధ్య అధికారులకు సూచించారు. నగరపరిధిలో ఎప్పటికప్పుడు చెత్తను తరలించేలా అన్ని చర్యలు చేపడుతున్నట్లు అయినా ఇంకా ఎక్కడైనా సరే పారిశుద్యం లోపించిన మరియు అపరిశుభ్రంగా ఉన్న నగరపాలక పారిశుధ్య కార్యదర్శులకు లేదా సిబ్బందికి వెంటనే సమాచారం అందించాలని నగరప్రజలకు కోరారు.

కాంగ్రెస్ టికెట్ ఎవరికిచ్చినా ఓకే

కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు వడ్ల ఆంజనేయులు

విశాలాంధ్ర-ఉరవకొండ : ఉరవకొండ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ టికెట్ ఎవరికీ ఇచ్చిన పార్టీ ఆదేశాల మేరకు ఐక్యంగా గెలుపు కోసం పనిచేస్తామని కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు వడ్ల ఆంజనేయులు పేర్కొన్నారు. శనివారం ఉరవకొండలో ఆ పార్టీ నాయకు లతో కలిసి ఆయన విలేకరులతో మాట్లాడుతూ అసెంబ్లీ నియోజకవర్గా నికి, పార్లమెంటు స్థానానికి అభ్యర్థులను పార్టీ ఎవరిని ఎంపిక చేస్తే వారి గెలుపు కోసం, పనిచేస్తామని తెలిపారు. గతంలో ఫలానా వారికి ఇన్ని ఓట్లు వచ్చాయి వీరికి, ఇన్ని ఓట్లు వచ్చాయి అని కాదు, ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ వైపు ప్రజలు చూస్తున్నారని వైఎస్ షర్మిలమ్మ న్యాయకత్వాన్ని పెద్దఎత్తున బలపరుస్తున్నారని, కార్యకర్తలు, నాయకులు కష్టపడి పని చేయాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బోయ ఓబులేసు, వజ్రకరూరు మండల కన్వీనర్ పందికుంట శ్రీకాంత్ వర్మ, విడపనకల్లు మండల కన్వీనర్ చెట్ల రాముడు, రామాంజనేయులు, కుమారస్వామి పాల్గొన్నారు.

అభివృద్ధి టీడీపీతోనే సాధ్యం..

విశాలాంధ్ర-కళ్యాణదుర్గం టౌన్ : రాష్ట్ర అభివృద్ధి జరగాలంటే టీడీపీ అధికారంలోకి రావాలని టీడీపీ అభ్యర్థి భార్య రమాదేవి, తనయుడు యశ్వంత్, కోడలు రిషితాలు పేర్కొన్నారు. శనివారం మున్సిపాలిటీ పరిధిలోని దొడగట్ట గ్రామంలో ఆ పార్టీ నాయకులతో ప్రచారం నిర్వహించి అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యమవుతుందని, అభ్యర్థి సురేంద్రబాబును అత్యధిక మెజార్టీతో గెలిపించి రాష్ట్ర అభివృద్ధికి సహకరించాలన్నారు. చంద్రబాబు ప్రవేశపెట్టిన పథకాలు రాష్ట్ర ప్రజలకు ప్రతి ఒక్కటి మేలు జరుగుతాయి అన్నారు. గ్రూపు రాజకీయాలకు తావివ్వకుండా ప్రతి కార్యకర్త పని చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు మాజీ మున్సిపల్ చైర్మన్ వైపై రమేష్, పట్టణ అధ్యక్షుడు షేక్ శర్మస్ వలి, ఆ గ్రామ పార్టీ ఇంచార్జిలు పాల్గొన్నారు.

ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ చేయూత

విశాలాంధ్ర-శెట్టూరు: కళ్యాణదుర్గం నియోజకవర్గానికి చెందిన పలువురికి ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో దాదాపుగా 45 వేల రూపాయలు చైర్మన్ బద్దే నాయక్ ఆపన్న హస్తం అందించారు. శనివారం స్థానిక ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ కార్యాలయంలో బెళుగుప్ప మండలం శ్రీరంగాపురం గ్రామానికి చెందిన సంతోష్ లా క్రోస్ క్రీడా, రూ.15 వేలు, శెట్టూరు మండలం బసంపల్లి గ్రామానికి చెందిన రాజకుమార్ (కిడ్నీ వ్యాధి)కి రూ.20 వేలు, కంబదూరు మండలం వెంకటంపల్లి గ్రామానికి చెందిన మల్లమ్మ కూతురు వివాహానికి రూ.10 వేలు సాయం అందించారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు కరణం రాము, ఎంఎస్ హనుమంతరాయుడు, లోకేష్, సూర్య టెక్స్ టైల్స్ యజమాని, సురేష్ పాల్గొన్నారు.

వైభవంగా ఉప్పరహాళ్ నరసింహస్వామి జలధి ఉత్సవం

విశాలాంధ్ర-బొమ్మనహాళ్,: మండలంలోని ఉప్పరహాళ్ గ్రామంలో వెలసిన ఉప్పరాళయ నరసిం హస్వామి జలధి శనివారం వైభవంగా జరిగింది. ఫాల్గుణ మాసం రెండో శనివారం సందర్భంగా ఉదయం 11 గంటలకు దేవాలయం నుండి స్వామి వారి విగ్రహాలతో బయలుదేరి ఉద్దేహాళ్ గ్రామసమీపంలోని వేదావతి హగరినదిలో చెలిమి తవ్వి అక్కడి గంగాజలాలతో అభిషేకం జరిపించి విశేష పూజలు నిర్వహిస్తారు. తిరిగి వేదావతి హగరినది నుండి ఊరేగింపుగా దేవాలయానికి సాయంత్రం చేరుకుంటారు. మండలంలోని శ్రీధంఘట్ట, గౌనూరు, కృష్ణాపురం, సింగానహల్లి, ఎల్బీనగర్ గ్రామాల నుండి వేలాది మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. మాజీ మంత్రి, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాసులు సతీమణి కాలవ విజయలక్ష్మి, తెలుగురైతు రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొండాపురం కేశవరెడ్డి, టీడీపీ మండల కన్వీనర్ బలరాంరెడ్డి, తెలుగురైతు నియోజకవర్గ అధ్యక్షుడు యర్రగుంట్ల వెంకటేశులు, సర్పంచ్ ముల్లంగి భారతి భాస్కరనాయుడు పాల్గొన్నారు.

క్షయ వ్యాధిపై అవగాహన ర్యాలీ



విశాలాంధ్ర-ఉరవకొండ: ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం సందర్భంగా శనివారం ఉరవకొండ మండలం రాకెట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ వెంకటేష్ నాయక్ ఆధ్వర్యంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు అవగాహన కల్పించారు. క్షయ వ్యాధి మైకో బ్యాక్టీరియం ట్యూబర్ కులై అనే ఒక రకమైన సూక్ష్మ క్రిమి వల్ల సంక్రమిస్తుందని, ఉదయం సాయంత్రం అధిక జ్వరం రావడం బరువు తగ్గడం ఆకలి దగ్గడం, దగ్గుతో పాటు కళ్లే పడడం లాంటి లక్షణాలు ఉంటాయని తెలిపారు. క్షయ రోగులు దగ్గినప్పుడు తుమ్మినపుడు వ్యాధికారక క్రిములు ఇతరులకు సంక్రమిస్తాయని తెలిపారు. పిల్లలు పుట్టిన వెంటనే బీసీజీ వ్యాక్సిన్ వేయించాలని తెలిపారు. వ్యాధి లక్షణాలు ఉన్నవారు గళ్ల పరీక్ష ఎక్సరే తీయించుకోవాలని డాట్ పద్దతిలో ఉచితంగా మందులు అందచేస్తారని తెలిపారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సిహెచ్ఓ నాగరంగయ్య హెల్త్ ఎడ్యుకేటర్ ఎస్ఎండి షఫీ, సూపర్ వైజర్ శేఖర్ సిఓ భగవాన్ దాస్, స్టాఫ్ నర్స్ సునీత, ఫార్మసిస్ట్ మంగమ్మ పాల్గొన్నారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

దేశానికి దిశా నిర్దేశం చేసిన మహోన్నతుడు అంబేద్కర్

- చింతపర్తి చంద్రయ్య

అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ చేస్తున్న దృశ్యం

విశాలాంధ్ర-ఉరవకొండ : కుల, మత బేధం లేకుండా ప్రతి ఒక్కరూ సమానమేనని దిశా నిర్దేశం చేసిన మహనీయుడు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అని అంబేద్కర్‌పై ఫిలాసఫీ చేసిన చింతపర్తి చంద్రయ్య, ఎస్కే యూనివర్సిటీ లెక్చరర్ సుబ్రమణ్యం, ప్రజా గాయకుడు ఆదినారాయణ పేర్కొన్నారు. శనివారం ఉరవకొండ 3వ వార్డు జోగప్ప బావి వీధిలో నూతనంగా ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం వక్తలు మాట్లా డుతూ స్వాతంత్ర్యం వచ్చిన తొలిరోజుల్లో అంబేద్కర్ గురించి ఎవరికి కూడా అంత అవగాహన కూడా ఉండేది కాదన్నారు. ప్రపంచంలోనే భిన్నంగా భారతదేశంలో బీఆర్ అంబేద్కర్ అహింసా మార్గాన్ని ఎంచుకొని పరిపాలన వ్యవస్థను మార్చడంతో పాటు సమానత్వంపై ప్రత్యేక శ్రద్ధ చూపించారని అప్పుడే రాజ్యాం గాన్ని రచించారన్నారు. గ్రామాల్లో కుల,మత అనే బేధాలు లేకుండా అందరూ సమానమే అనే విధానాన్ని తీసుకొచ్చారని కొనియా దారు. కార్యక్రమంలో విగ్రహ ఆవిష్కరణ కన్వీనర్ విశ్రాంతి ఉపాధ్యాయులు తమన్న, విగ్రహ దాత గంగోలరాజు, దళిత సంఘం నాయకులు మీనుగా గోపాల్, మాల మహానాడు నాయకులు మొలక బాలరామాంజనేయులు, అంబేద్కర్ యువ జన కమిటీ సభ్యులు తేజ, కృష్ణ, చాముండి మోహన్ పాల్గొన్నారు.

విశాఖ డ్రగ్స్ సరఫరా వెనుక వైసీపీ నేతల హస్తం

మాజీ మంత్రి పరిటాల సునీత

మాట్లాడుతున్న పరిటాల సునీత

విశాలాంధ్ర-అనంతపురం రూరల్: విశాఖ డ్రగ్స్ సరఫరా వెనుక వైసిపి నేతల హస్తం ఉందని మాజీ మంత్రి పరిటాల సునీత అన్నారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ డ్రగ్స్ మాఫియాలో వైసీపీ నేతలు ఉన్నారని తెలుసుకొని సజ్జల రామకృష్ణారెడ్డి టిడిపిపై ఆరోపణలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దొంగే దొంగ అన్నట్టుగా వారి వ్యవహారం ఉందన్నారు. వైసీపీ నాయకులతో నిందితులకు సంబంధాలున్నాయనే విషయం రాష్ట్ర ప్రజలకు తెలుసన్నారు. కూనం వీరభద్రరావుకు వైసీపీ నాయకులతో సంబంధాలున్నాయని.. సంక్రాంతి సందర్భంగా ఏర్పాటు చేసిన ఫెక్సీల్లో జగన్, వైసీపీ నేతల ఫోటోలు ఉన్నాయని.. దీనికి సమాధానం చెప్పకుండా తిరిగి టీడీపీపై దాడి చేసేందుకు వైసీపీ ప్రయత్నం చేస్తున్నదని మండిపడ్డారు. జగన్ ఐదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని గంజాయి రాష్ట్రంగా మార్చేశారని ఆరోపించారు. ఆంధ్రప్రదేశ్‌ను డ్రగ్స్ క్యాపిటల్‌గా మార్చిన ఘనత వైసీపీకే దక్కుతుందన్నారు. గతంలో కాకినాడ ఎమ్మెల్యే డ్రగ్స్ కేసులో ఇరుక్కుంటే.. ఆ కేసులో ఇప్పటిరవకు పురోగతి లేదన్నారు. ఈ ఎన్నికల్లో ప్రజలు జగన్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పాలన్నారు.

రోడ్డు ప్రమాదంలో టీడీపీ నాయకుడు మృతి

- ఆ వార్త వినగానే పిన్నతల్లి మృతి....

విశాలాంధ్ర-పామిడి: ద్విచక్ర వాహనం బోల్తా పడి వ్యక్తి మృతి చెందాడు. ఆ వార్త వినగానే పినతల్లి గుండెపోటుతో మరణించింది. కుటుంబ సభ్యుల వివరాల మేరకు.. సుబ్రహ్మణ్యం(45) తన రియల్ ఎస్టేట్ వ్యాపారం చూసుకొని పామిడి నుంచి తన స్వగ్రామం సొరకాయలపేటకు శుక్రవారం సాయంత్రం ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా పెట్రోలు బంకు దగ్గర ఎదురుగా వస్తున్న వాహనంను తప్పించ బోయి ప్రమాదవశాత్తు కల్వర్టును ఢీకొనడంతో తీవ్రంగా గాయపడ్డాడు. బాట సారులు పామిడి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా వైద్యులు పరీక్షించి పరిస్థితి విష మంగా ఉండటంతో హుటాహుటిన బెంగళూరు ప్రైవేటు ఆసుపత్రిలో చేర్చారు. చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఈ వార్త వినగానే పిన్నతల్లి లక్ష్మిదేవి గుండె పోటుతో మృతి చెందింది. మృతుడు దానధర్మాలు, తోటి మనిషి పట్ల చేయూత నిచ్చే ఆపద్ధర్మ స్వభావి కావడంతో గ్రామం శోకసంద్రంలో మునిగి పోయింది.

బాబు ముఖ్యమంత్రి కావాలి..

విశాలాంధ్ర-డి.హీరేహాళ్: మనందరి భవిష్యత్తు బాంగుడాలంటే నారా చంద్ర బాబునాయుడు ముఖ్యమంత్రి కావాల్సిందేనని టీడీపీ మండల కన్వీనర్ హనుమంతరెడ్డి పేర్కొన్నారు. శనివారం హీరేహాళ్ గ్రామంలో ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఇంటింటా తిరుగుతూ తెలుగుదేశం ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్‌పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. గడిచిన ఐదేళ్ల వైసీపీ పాలనలో రాష్ట్రం అదోగతి పాలైందన్నారు. ఇష్టానుసారంగా నిత్యావసర ధరలు, కరెంటు బిల్లులు, చార్జీలు పెంచి ప్రజలపై భారాలను మోపుతున్నారన్నారు. ఇలాంటి ప్రభుత్వానికి ప్రజలు బుద్ధిచెప్పాలని, రాయదుర్గంలో ఎమ్మెల్యేగా కాలవ శ్రీనివాసులను, ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడిని చేసుకుందామన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ మొండి మల్లికార్జున, ఓబుళాపురం బించే బసప్ప, తాయప్ప, మాకాని వెంకటేష్, హీర్దేహాళ్ షణ్ముఖ, చెర్లోపల్లి మల్లికార్జున పాల్గొన్నారు.

రజకుల దోబీ ఘాట్ సమస్య పరిష్కారం

విశాలాంధ్ర-యాడికి : రాయలచెరువు గ్రామంలోని రజకులకు తాడిపత్రి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ఆదేశాల మేరకు దోబీ ఘాట్లను కట్టించి నీళ్ల వదిలినట్లు రాయలచెరువు వైసీపీ సమన్వయకర్త తలారి నాగేష్ తెలిపారు. రాయల చెరువు గ్రామంలో రజకులు సరైన ధోబి ఘాటు, నీళ్ల లేక చాలా ఇబ్బందులు పడేవారు. ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డిని కలిసి వారి సమస్యలు తెలియజేయగా వెంటనే స్పందించిన ఎమ్మెల్యే దోబీ ఘాట్ నిర్మించి నీళ్ల వదిలారు. శాశ్వత పరిష్కారం చూపిన ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మూల హనుమంత్ రెడ్డి, మోటుపల్లి రవికాంత్, డాక్టర్ శివయ్య, జిలాన్ భాష, ఉపేందర్ గౌడ్, నారాయణరెడ్డి, ప్రవీణ్ కుమార్ యాదవ్, మూల రవికుమార్ పాల్గొన్నారు.

జర్నలిస్టుల సమస్యలను మేనిఫెస్టోలో చేర్చండి

మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర రెడ్డికి ఏపీయూడబ్ల్యూజె వినతి

విశాలాంధ్ర-ఉరవకొండ: జర్నలిస్టులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యల పరిష్కారానికి, సంక్షేమానికి సంబంధించిన అంశాలను మీ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో చేర్చాలని ఏపీయూడబ్ల్యూజే ఉరవకొండ నియోజకవర్గం అధ్యక్షులు కె. ఆనందరావు, జిల్లా సహాయ కార్యదర్శి వి.రమేష్ బాబు, నాగరాజు, సీనియర్ జర్నలిస్టులు పేక్షావలి, అబ్దుల్ గఫూర్,శేఖర్, నరసింహ నాయక్ తదితరులు శనివారం ఉరవకొండలో మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వర్ రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు మాట్లాడుతూ మార్చి 23న భగత్ సింగ్ వర్ధంతి, దేశవ్యాప్త జర్నలిస్టుల కోర్కెల దినోత్సవంను పురస్కరించుకుని జర్నలిస్టులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో చేర్చాలని విజ్ఞప్తి చేశారు. మీడియా కమిషన్‌ను ఏర్పాటు చేయాలని, జర్నలిస్టులు మీడియా సంస్థల భద్రతకు జాతీయస్థాయిలో చట్టం తీసుకురావాలని, వర్కింగ్ జర్నలిస్టులకు వేతన సవరణ కోసం వేజ్ బోర్డును ఏర్పాటు చేయాలని కోరారు.

వైభవంగా శ్రీవారి పల్లకీ ఉత్సవం...

పల్లకిలో ఊరేగుతున్న నరసింహా స్వామి

విశాలాంధ్ర-ఉరవకొండ: ఉరవకొండ మండలం పెన్నాహోబిలం లక్ష్మీనరసిం హస్వామి ఆలయంలో శ్రీవారి పల్లకీ ఉత్సవం కార్యక్రమం శనివారం సాయంత్రం వైభవంగా జరిగింది. శ్రీదేవి, భూదేవి సమేత నరసింహస్వామి ఉత్సవమూర్తులను ప్రత్యేకంగా అలంకరించి శోభయ మానంగా తీర్చిదిద్దిన పల్లకిలో కొలువుంచి ఆలయం చుట్టూ ప్రదక్షిణ నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో విజయ్ కుమార్, అర్చకులు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

పేదల పక్షాన నిలిచిన వైసీపీని గెలిపిద్దాం

అనంతపురం పార్లమెంట్ అభ్యర్థి ఎం.శంకర్ నారాయణ

విశాలాంధ్ర-శింగనమల: పేదల పక్షాన నిలిచిన వైస్సార్సీపీని రానున్న ఎన్నికలలో భారీ మెజారిటీతో గెలిపించుకొని ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డిని చేసుకుందామని శింగనమల నియోజకవర్గం వైఎస్ఆర్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వీరాంజనేయులు, ఎంపీ అభ్యర్థి ఎం.శంకర్ నారాయణ అన్నారు. బుక్కరాయ సముద్రం మండలం నీలంపల్లి గ్రామంలో మన ఊరికి మన వీరా కార్యక్రమంలో భాగంగా, వైసీపీ జెండా ఊపి ఎన్నికల ప్రచారాన్ని నాయకులు, కార్యకర్తల మధ్య ఎం.శంకర్ నారా యణ, ఎం.వీరాంజనేయులు, పైలా నరసింహయ్యలు ప్రారంభించారు. గ్రామంలో వెలసిన శ్రీ రామలింగేశ్వర స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. నీలాంపల్లిలోని రామలింగేశ్వర స్వామి ఆలయం దగ్గర నుంచి పాత చెదళ్ల, కొత్త చెదళ్ల, రోటరీపురం గ్రామాలలో ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టారు.ఇంటింటికీ తిరిగి ప్రజల యోగ క్షేమాలను అడిగి తెలుసు కున్నారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయడం ద్వారా అభివృద్ధి, సంక్షేమ పథకాలు కొనసాగించుకుందామన్నారు. ఒక్కసారి అవకాశం ఇస్తే శింగనమల నియోజకవర్గాన్ని అందరి సహకారంతో మరింత అభివృద్ధి చేస్తానని తెలియజేస్తూ కరపత్రం అందజేస్తూ ఓటు అభ్యర్థించారు. వీరాంజనేయులు మాట్లాడుతూ.ప్రజా సంకల్ప యాత్రలో ప్రజల ఇబ్బందులను కళ్లారా చూసిన వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక పేదల అభ్యున్నతి కోసం నవరత్నాల పథకాలు అమలు చేశారన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల వల్ల పేదల జీవన ప్రమాణాలు మెరుగు పడ్డాయన్నారు. గత టిడిపి పాలనలో ప్రజలకు ఫలానా చేసామని చెప్పుకోవడానికి ఏమీ లేకపోవడంతో జగనన్న మీద తప్పుడు ప్రచారాలు చేయడమే పనిగా పెట్టు కుందన్నారు. నియోజకవర్గంలో ఎన్నడూ లేనివిధంగా ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి అభివృద్ధి చేసి చూపించారన్నారు. కరోనా సమయంలో నియోజక వర్గం లోని ప్రజలను పట్టించుకున్న పాపానపోని టీడీపీ నాయకులు కూడా అభివృద్ధి గురించి మాట్లాడం సిగ్గుచేటన్నారు. ప్రస్తుతం అందిస్తున్న పథకాలు కొనసాగా లంటే మరోసారి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా ఆశీర్వదించాలని కోరారు. అనంతపురం పార్లమెంట్ అభ్యర్థిగా శంకర్ నారాయణను, ఎమ్మెల్యే అభ్యర్థిగా వీరాంజనేయులు అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పైలా నరసింహయ్య, నియోజకవర్గ పరిశీలకులు రమేష్ రెడ్డి, ప్రభుత్వ విద్యా సలహాదారు ఆలూరు సాంబ శివారెడ్డి, ఆర్టీసీ జోనల్ చైర్ పర్సన్ మాల్యవంతం మంజుల, వైఎస్సార్సీపీ నాయకులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి

www.visalaandhra.com

కర్నూలు, ఆదివారం 24, మార్చి 2024

భగత్‌సింగ్ సేవలు చిరస్మరణీయం

విశాలాంధ్ర-కదిరి: పట్టణంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో భగత్‌సింగ్ 93వ జయంతి పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వల్లం రాజేంద్రప్రసాద్ ,జిల్లా ఉపాధ్యక్షుడు శేషం మహేంద్రలు మాట్లాడుతూ అమర వీరుడా భగత్ సింగ్-నీ రక్తం వృధాకాదు.. నూనూగు మీసాల వయస్సులో ఉరికంబాన్నే చిరునవ్వుతో ముద్దాడి వీరమరణం పొందిన భగత్‌సింగ్ నేటి విద్యార్థి యువతకు ఆదర్శమన్నారు. జలియన్ వాలాబాగ్ రక్తపు మట్టి వాసనతో స్వాతంత్ర పోరాటంలో పాల్గొని విప్లవ పోరాటంతోనే ఈదేశ విముక్తి అని పోరాడి జైళ్లనే ఉద్యమ కేంద్రాలుగా మలచిన విప్లవ వీరుడు సర్దార్ భగత్‌బిసింగ్ అన్నారు.బిజెపి ప్రభుత్వం దేశవ్యాప్తంగా నూతన జాతీయ విద్యా విధానం 2020 ని తీసుకురావడానికి వ్యతిరేకిస్తూ దేశవ్యాప్తంగా అఖిల భారత విద్యార్థి ఫెడరేషన్ ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో కోటి మందితో సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి జనవరి 23వ తేదీ ప్రారంభించి దేశవ్యాప్తంగా దాదాపు రెండు నెలలుగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు, మేధావులు, విద్యావంతులు, కవులు, కళాకారులు , రచయితలు, ప్రజాస్వామిక వాదులు, అభ్యుదయ వాదులకు ధన్యవాదాలు తెలియజేశారు. భగత్‌సింగ్ పేరును రాజకీయాల కోసం వాడుతున్నారని బ్రిటీషు పాలకుల నుండి భారతదేశ విముక్తి కోసం ప్రాణాలర్పించిన యువ కిశోరం భగత్‌సింగ్‌కు వెంటనే భారతరత్న ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు భాస్కర్ వేణు, అనిల్, ప్రశాంత్, వినయ్ పాల్గొన్నారు.

మాకు భగత్‌సింగ్ స్ఫూర్తి ...

విశాలాంధ్ర-ధర్మవరం : భగత్‌సింగ్ స్ఫూర్తితో ఉద్యమాలు చేస్తామని, యువతీయువతులకు ఆదర్శప్రాయుడు భగత్‌సింగ్ అని ప్రగతి శీలా విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు మంజుల నరేంద్ర పేర్కొన్నారు. ఈ సందర్భంగా కార్యాలయంలో భగత్‌సింగ్ 93వ వర్ధంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. దేశ స్వాతంత్ర్యం కోసం బ్రిటిష్ సామ్రాజ్యంపై అనేక పోరాటలు నిర్వహించి, బ్రిటిష్ వారిచేతిలో 23 ఏళ్ల వయసులో ఉరికంబం ఎక్కిన విప్లవ వీరకిషోరం భగత్ సింగ్ అన్నారు. నేటియువత, విద్యార్థులు తమ హక్కుల సాధనకోసం విద్య, ఉద్యోగం కోసం భగతసింగ్‌ను ఆదర్శంగా తీసుకుని పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పీఎస్‌యూ నాయకులు హరికృష్ణ, భరత్, నవీన్, పవన్, గిరీష్ పాల్గొన్నారు.

ఎన్నికల విధుల్లో పొరపాట్లు జరగరాదు

నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, ఆర్డీవో వెంకట శివరామిరెడ్డి

విశాలాంధ్ర-ధర్మవరం: ఎన్నికల విధుల్లో పొరపాట్లకు తావు ఇవ్వరాదని ఆర్డీఓ, నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి వెంకట శివరామిరెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు ఆర్డిఓ కార్యాలయ సమావేశ భవన్లో సెక్టార్ ఆఫీసర్స్ కు రూట్ ఆఫీసర్స్ కు సార్వత్రిక ఎన్నికల విధులపై శిక్షణా తరగతులు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల్లో బాధ్యతతో కూడిన విధులను నిర్వర్తించాలని, ఎక్కడా ఎటువంటి పొరపాట్లకు తావు ఇవ్వకుండా, తమ విధులను నిర్వర్తించాలని తెలి పారు. ప్రతి ఓటరు తమ ఓటు హక్కును వినియోగించు కునే విధంగా అందరూ తమ సహాయ సహకారాలను అందించాలని తెలిపారు. తాము పంపిణీ చేసిన ప్రొఫార్మా ఎన్నికల నియమ నిబంధనల ప్రకారం భర్తీ చేసి వెంటనే సమర్పించారని తెలిపారు. నిర్లక్ష్య ధోరణి ఉంటే కఠిన చర్యలు తప్పవని తెలిపారు. అదేవిధంగా ప్రతి వార్డు లలోని పోలింగ్ బూతులలో అన్ని వసతులు సౌకర్యాలు ఉన్నాయా? లేదా? వెంటనే పరిశీలించాలన్నారు. మహిళ లకు, పురుషులకు వేరువేరు బాత్రూములు, ర్యాంపు, నెట్వర్క్, గాలి, వెలుతురు, పోలింగ్ బూతులు ఏ స్టేజిలో ఉన్నాయి అన్న వాటిని కూడా తప్పనిసరిగా పరిశీలించా లన్నారు. డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌కు లొకేషన్ కు ఎంత దూరం ఉంది? సజావుగా ఎన్నికల నిర్వహణకు విధులే కీలకపాత్ర వహిస్తాయని తెలిపారు.

ప్రశాంత ఎన్నికలకు ఏర్పాట్లు

కళ్యాణదుర్గంలో కలెక్టర్ ఎస్పీ పర్యటన

విశాలాంధ్ర-కళ్యాణదుర్గం: కళ్యాణదుర్గం నియోజకవర్గంలో ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేలా చర్యలు చేపట్టాలనికలెక్టర్ ఎం.గౌతమి, ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. శనివారం కళ్యాణ దుర్గం, రాయదుర్గంలలో పర్యటించారు. కళ్యాణదుర్గం అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేస్తున్న డిస్ట్రిబ్యూషన్ కేంద్రం, ఈవీఎం కమిషనింగ్, స్ట్రాంగ్ రూమ్, మెటీరి యల్ రూమ్‌లను.. రాయదుర్గం మార్కెట్ యార్డులో ఏర్పాటు చేస్తున్న డిస్ట్రిబ్యూషన్ కేంద్రం, ఈవీఎం కమిషనింగ్, స్ట్రాంగ్ రూమ్, మెటీరియల్ రూమ్ లను, సమీపంలో ఉన్న ఉర్దు స్కూలు మైదానాలను కలెక్టర్, ఎస్పీలు పరిశీలిం చారు. ఈకార్యక్రమాలలో ఆర్‌ఓ రాణి సుస్మిత, డిఎస్పీ శ్రీనివాసులు, సి.ఐలు హరినాథ్, చంద్రశేఖర్, నాగ రాజు, ప్రసాద్, రెండు నియోజకవర్గాల్లోని ఎస్సైలు, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

పుట్టపర్తి కోర్టు పనితీరు భేష్..

- ఏడీజే శోభారాణి కితాబు

విశాలాంధ్ర-పుట్టపర్తి: పుట్టపర్తి కోర్టు పనితీరుపై ఫోర్త్ అడిషనల్ డిస్ట్రిక్ట్ సెషన్స్ జడ్జి ఎమ్.శోభారాణి సంతృప్తి వ్యక్తం చేశారు. వార్షిక తనిఖీలో భాగంగా శనివారం పుట్టపర్తి కోర్టును సందర్శించి రికార్డులను పరిశీలించారు. పుట్టపర్తి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కత్తి గంగిరెడ్డి ఆధ్వర్యంలో పుట్టపర్తి బార్ సభ్యులు శోభారాణిని స్వాగతిస్తూ మర్యాద పూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా కోర్టు పనితీరుపై బార్ సభ్యులతో వాకబు చేశారు. కేసుల సత్వర పరిష్కార దిశగా పురోగతి ఉందని అభిప్రాయపడ్డారు. ప్రధానంగా బార్ అండ్ బెంచ్ మధ్య సత్సంబంధాలు భేషుగ్గా ఉన్నాయని తద్వారా డిస్పోజల్ సంఖ్య మెరుగ్గా ఉంద న్నారు.. న్యాయవాదులు సైతం అంకితభావంతో కేసుల పట్ల కన పరుస్తున్న శ్రద్ధ మూలంగా సత్వర పరిష్కారానికి అవకాశం కలుగు తోందని కితాబు నిచ్చారు. ప్రధానంగా కోర్టు పరిసరాలను సైతం చక్కగా తీర్చిదిద్దారన్నారు. అనంతరం న్యాయవాదులు ఏడీజేకు సత్యసాయి చిత్రపటం అందజేసి శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో పుట్టపర్తి జూనియర్ సివిల్ జడ్జి రాకేష్ పుట్టపర్తి బార్ అధ్య క్షులు కత్తి గంగిరెడ్డితో పాటు బార్ సభ్యులు యదుభూషన్ కృష్ణమూర్తి అబూబకర్ ఇందిర నాగేంద్ర హరిక్రిష్ణగౌడ పాల్గొన్నారు.

గెలుపే లక్ష్యం-ఫలితాలే మా నినాదం

విశాలాంధ్ర-ధర్మవరం: గెలుపే లక్ష్యమని, ఫలితాలే మా నినాదమని శ్రీ విజ్ఞాన్ స్టడీ సర్కిల్ నిర్వాహకులు జే.రమేష్ పేర్కొన్నారు. శనివారం మాట్లాడుతూ మా స్టడీ సర్కిల్లో పాలిటెక్నిక్ (సీప్), ఏపీఆర్జేసీ, ఆర్‌డీటీ, అగ్రి పాలీసెట్ లాంటి కోచింగులు ఇస్తూ అగ్రస్థానంలో ఉన్నామని తెలిపారు. గతంలో ఏపీఆర్జేసీ నందు రాష్ట్ర 10, 21, 29, 34, 36, 42 ర్యాంకులను సాధించడం జరిగిందని వారు సంతోషాన్ని వ్యక్తం చేశారు. కోచింగును కేపీటీ వీధిలోని శ్రీ వాసవి జూనియర్ కళాశాలలో ఉదయం 11 నుండి సాయంత్రం 4 వరకు ఈనెల 29వ తేదీ నుండి నిర్వహిస్తున్నామని తెలిపారు. అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే షార్ట్ కం మెథడ్స్‌తో కూడిన బోధన ఉంటుందని ఇంగ్లీష్ అండ్ తెలుగు మీడియం విద్యార్థులకు ప్రత్యేక తరగతులు ఉంటాయని, వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తామని తెలిపారు. 11ఏళ్లుగా పాలిటెక్నిక్, ఏపీఆర్జేసీ, ఆర్‌డీటీ సెట్ ఫలితాల్లో జిల్లాలోనే అత్యధిక సీట్లు సాధించి అందరి మన్ననలు పొందడం జరుగుతుందని తెలిపారు. ఇటువంటి అవకాశాన్ని విద్యార్థులందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

హనుమంత వాహనంపై దర్శనమిచ్చిన నారసింహుడు

విశాలాంధ్ర-కదిరి: నవ నారసింహ క్షేత్రాల్లో ఒక్కటైనా శ్రీమత్ ఖాద్రీ లక్ష్మీనరసింహ స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా నారసింహుడు హనుమంత వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు.మహా విష్ణువు దశావతాలలో ఒకటైన రామావతారంలో రాక్షస. సంహారం అనంతరం రామ లక్ష్మణులను హనుమంతుడు తన బుజస్కందాలపై ఎత్తుకొని భక్తిని చాటుకొన్నారని పురాణాలు చెబుతున్నాయి. నరసింహ అవతారంలో కూడా హిరణ్య కశ్యపుని సంహారం అనంతరం శ్రీ మహా విష్ణువును సాక్షాత్తు హనుమంతుడే తన భుజ స్కందాలపై మోశాడనే నానుడి కలదు. ఇందులో భాగంగా శనివారం ఖాద్రీశుని ప్రత్యేకంగా అలంకరణ చేసిన పల్లకిలో ఉంచి ఆలయ ప్రధాన అర్చకులు ఏవి.నరసింహచార్యులు, పార్థసారధి చార్యులు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం రాత్రి తిరుమాడ వీధుల్లో విహరించిగా భక్తులు భక్తిశ్రద్ధలతో భజనలు చేస్తూ కాయకర్పూరం అందచేసి మొక్కులు తీర్చుకొన్నారు. ఆలయ ప్రాంగణంలో భక్తుల కాలక్షేమం కోసం సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను ఎంతో ఆకట్టుకుంటున్నాయి.భక్తులకు ఎటువంటి సౌకర్యాలు కలగకుండా డిఎస్పీ శ్రీలత ఆధ్వర్యంలో ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఉభయదారులుగా జొన్నా వీరయ్య, జొన్నా వీర శేషయ్య వ్యవహరించారు. కార్యక్రమంలో ఆలయ ఉపు కమిషనర్ వెండిదండి శ్రీ నివాసరెడ్డి, ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

నవరత్నాలే వైసీపీ విజయ సోపానాలు

విశాలాంధ్ర-తనకల్లు: నవరత్నాలే వైసీపీ విజయ సోపానాలని జగనన్న గెలుపు కోసం వైసీపీని 2024లో అధికారంలోకి తేవడానికి సిద్ధంగా ఉండాలని కదిరి వైయస్సార్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బి.ఎస్.మక్బూల్ తెలిపారు. శనివారం 200 ద్విచక్ర వాహనాలతో భారీ ర్యాలీ చేపట్టారు. తనకల్లులో మొదలైన ర్యాలీ నల్లచెరువు గాండ్లపెంట మీదుగా రాచినేపల్లి బండకాడిపల్లి దిగువ హరిజనవాడ ఎగువారి జనవాడ కాట్నేపల్లి పాముదుర్తి వారి పల్లి గ్రామాలలో ప్రచారం నిర్వహించారు. సంక్షేమమందిస్తున్న జగనన్నను అధికారంలోకి తేవడానికి మరొక్కసారి అందరూ సిద్ధంగా ఉండాలన్నారు. డ్వాక్రా మహిళలతో పాటు అన్ని వర్గాలకు మేలుచేసిన ప్రభుత్వం వైయస్సార్ ప్రభుత్వం అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వజ్ర భాస్కర్ రెడ్డి, మాజీ సమన్వయకర్త ఎస్ఎండీ ఇస్మాయిల్, నాయకులు సాధత్ ఆలీ, మాజీ టెంపుల్ చైర్మన్ గోపాలకృష్ణ, మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు.

సొమ్ము రికవరీ చేసిన వన్‌టౌన్ పోలీసులు..

విశాలాంధ్ర-ధర్మవరం : పట్టణంలోని ఎల్సికేపురంలో వారం రోజుల కిందట అమృతవల్లి అనే ఓ మహిళ దుకాణంలో ముగ్గురు వ్యక్తులు కత్తితో దాడి చేసి,బెదిరించి గొలుసు, కమ్మలు వెండి పూత వినాయక విగ్రహం దొంగతనం చేసి పారిపోయారు. బాధితురాలు అమృతవల్లి వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా 24 గంటల్లో ఇద్దరు వ్యక్తులను సిఐ సుబ్రహ్మణ్యం అరెస్టు చేయడం జరిగింది. అనంతరం మరొక వ్యక్తిని గాలించి పట్టుకొని, తమదైన శైలిలో విచారణ చేపట్టగా ఆ దొంగ నుండి గొలుసు, కమ్మలు, వెండి పూతతో పూసిన వినాయక విగ్రహాన్ని స్వాధీనం చేసుకొని బాధితురాలికు అందజేశారు. ముగ్గురు దొంగల్లో ఒకరు మైనరు, మరొకరు బాల నేరస్థుడు, తన్వీర్ కలిసి ఈ దొంగతనం చేశారని సిఐ తెలిపారు. సొమ్ము రికవరీ పట్ల వార్డు కౌన్సిలర్ బుశెట్టి రామకృష్ణ, బాధితురాలు అమృతవల్లి వన్‌టౌన్ సిఐకు సిబ్బందికి కృతజ్ఞతలను తెలియజేశారు. రికవరీని కొన్ని రోజుల్లోనే కవర్ చేయడంలో సిబ్బందిని, సిఐ సుబ్రహ్మణ్యంను డీఎస్పీ శ్రీనివాసులు అభినందించారు.

నేడు పౌర్ణమి గరుడసేవ...

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని బ్రాహ్మణ వీధిలో గల శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవస్థానంలో ఈనెల 24వ తేదీ ఆదివారం సాయంత్రం 6 గంటలకు పౌర్ణమి గరుడ సేవను నిర్వహిస్తున్నట్లు ఆలయ చైర్మన్ దాశెట్టి సుబ్రహ్మణ్యం, ఆలయ ఈవో వెంకటేశులు, వైస్ చైర్మన్ కుండా చౌడయ్య పేర్కొన్నారు. శనివారం వారు మాట్లాడుతూ గరుడసేవ కార్యక్రమం టీటీడీ తరహా ఇక్కడ కూడా నిర్వహిస్తున్నందుకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. గరుడ సేవకు దాతలుగా మహాలక్ష్మి, బూసెట్టి రామకృష్ణ, రవితేజ, హారిక అండ్ గౌతమ్, సౌమ్య, నాగ, మనమ్మ, పిన్ను నాగేంద్ర అండ్ సన్స్ వారు నిర్వహించడం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేశారు. స్వామివారికి ప్రత్యేక పూజలు తర్వాత, సాయంత్రం 6 గంటల నుండి రాత్రి వరకు ప్రత్యేక వాహనంలో అలంకరించిన గరుడ వాహనంలో ఊరేగింపు కార్యక్రమం కూడా ఉంటుందని తెలిపారు.

మాతృమూర్తిని కోల్పోయి పరీక్షకు హాజరు

విశాలాంధ్ర-తనకల్లు: మాతృమూర్తిని కోల్పోయి ఓ విద్యార్థి పదో తరగతి పరీక్షకు హాజరైన ఘటన తనకల్లు మండలంలో వెలుగుచూసింది. పదో తరగతి పరీక్షలు రాస్తున్న షేక్ షాహిద్ తల్లి శుక్రవారం రాత్రి హఠాన్మరణం చెందింది. తల్లిని కోల్పోయిన బాధతో, తన భవిష్యత్తుకోసం బాధాతప్త హృద యంతో పరీక్షకు హాజరయ్యాడు. మిత్రులు సానుభూతిని తెలియజేస్తూ ఇలాంటి పరిస్థితులు ఏ విద్యార్థికి రాకూడదని ప్రార్థించారు.

సరిహద్దు చెక్‌పోస్ట్ తనిఖీ చేసిన ఆర్డీఓ

విశాలాంధ్ర-అమదగూరు: సార్వత్రిక ఎన్నికల దృశ్య కర్ణాటక మద్యం, ధనం ఆంధ్రాకు తరలిరాకుండా బిల్లూరు బార్డర్, వెంకటనారాయణ పల్లి బార్డర్ వద్ద అమడగూరు పోలీసులు నూతనంగా ఏర్పాటు చేసిన చెక్ పోస్టులను పుట్టపర్తి ఆర్డిఓ భాగ్యరేఖ శనివారం పరిశీలించి తాసిల్దార్ రామనాథరెడ్డిని, ఎస్ఐ మక్బుల్ భాషాలను వివరాలు అడిగి తెలుసుకున్నారు. చెక్‌పోస్టు వద్ద 24 గంటలు గట్టి బందోబస్తు నిర్వ హించాలని హెచ్చరించారు. ఎస్ఐ మాట్లాడుతూ మండలంలో ఎవరైనా అనుమానస్పద స్థితిలో సంచరిస్తే వెంటనే పోలీసులకు తెలియజేయాలని ప్రజలకు తెలిపారు. ఆర్ఐ ఈశ్వరయ్య, ఇంచార్జ్ ఎంపీడీఓ పాల్గొన్నారు.

అభివృద్ధి సంక్షేమంతోనే గెలుపు ..



విశాలాంధ్ర-పుట్టపర్తి : అభివృద్ధి సంక్షేమమే తిరిగి గెలిపిస్తుందని ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని సత్యమ్మ గుడి ప్రాంతం నుంచి గోవిందపేట, ఎస్బిఐ రోడ్డులో ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్ ఐదేళ్ల కాలంలో అమలు చేసిన సంక్షేమం, అభివృద్ధిని కరపత్రాల ద్వారా వివరించారు. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను 99 శాతం నెరవేర్చామని ఈసారి ఎన్నికలలో తప్పకుండా ఆదరించి వైసీపీని గెలిపించాలని కోరారు. నియోజకవర్గంలో 193 చెరువులో నింపే కార్యక్రమం ప్రారంభమైందని, యువతకు ఉపాధి కల్పించే విధంగా భవిష్యత్తులో తగు చర్యలు తీసుకుంటామన్నారు. నియోజకవర్గంలో 25 వేల ఇళ్లను నిర్మిస్తున్నట్లు చెప్పారు. వైసీపీ పట్టణ కన్వీనర్ రంగారెడ్డి, మున్సిపల్ చైర్మన్ తుంగ ఓబుళపతి, వైస్ చైర్మన్లు పాల్గొన్నారు.

డీలర్లు, ఎండీయూ ఆపరేటర్లు ఎన్నికల ప్రచారంలో పాల్గొంటే చర్యలు

విశాలాంధ్ర-అగళి : సార్వత్రిక ఎన్నికల్లో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమల్లో ఉన్నందున ఏ పార్టీ తరఫున ఎన్నికల ప్రచారంలో ఏపీ షాప్ డీలర్లు , ఎండియు ఆపరేటర్లు కానీ పాల్గొంటే వారిని విధుల నుంచి తొలగించడం జరుగుతుందని తహసిల్దార్ వెంకటేశ్వర్లు తెలిపారు. ఎన్నికల ఉల్లంఘనలపై సాక్ష్యంతో సహా ఫోటో లేదా వీడియో లేదా ఆడియో రూపంలో రికార్డు చేసి సి విజిల్ యాప్ ద్వారా అప్లోడ్ చేస్తే ఫిర్యాదు చేసిన 5 నిమిషాల్లో ఎన్నికల అధికారులు రంగంలోకి దిగుతారన్నారు.

గుండె పట్ల జాగ్రత్తలు తీసుకోవాలి

విశాలాంధ్ర-ధర్మవరం: గుండెపట్ల ప్రతి ఒక్కరూ తగిన జాగ్రత్తలను తీసుకోవాలని సీనియర్ సివిల్ జడ్జ్ గీతావాణి పేర్కొన్నారు.. శనివారం కోర్టు ఆవరణలో అనంతపురం కిమ్స్ సవేరా హాస్పిటల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత గుండె వైద్య శిబిరానికి ముఖ్యఅతిథిగా జడ్జి గీతావాణి హాజరయ్యారు. ఈ శిబిరం బార్ అసోసియేషన్ అధ్యక్షులు లాయర్ సుబ్బారావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ శిబిరంలో జి ఆర్ బి ఎస్/బీపీ/ ఈసీజీ/ 2డి ఎకో ఉచితంగా నిర్వహించారు. గుండె నొప్పి,, చాతి నొప్పి,, గుండె దడ, ఆయాసం, కళ్ళు తిరగడం,, గుండెలో మంట కలగడం, చాతిలో బరువుగా ఉండడం, నిద్రలో ఆయాసం వచ్చి లేచి కూర్చోవడం, కాళ్లు వాపు రావడం, చెమటలు పట్టడం లాంటి వాటికి వైద్య చికిత్సలతో పాటు ఆరోగ్య సలహాలు కూడా ఇచ్చారు. జడ్జిలతో పాటు న్యాయవాదులు కోర్టు సిబ్బంది కలిసి 110 మందికి వైద్య చికిత్సలను అందించడం జరిగిందని బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లాయర్ సుబ్బారావు తెలిపారు. ఇటువంటి శిబిరాలు నిర్వహించడం పట్ల సీనియర్ సివిల్ జడ్జ్ గీతావాణి, పిడిమ్. ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ శివపార్వతి, ఏటీఎం అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జ్ రమ్య సాయి లు తమ సంతోషాన్ని తెలిపారు.

ఎన్నికల్లో వైసీపీని ఓడిద్దాం...

విశాలాంధ్ర-రాప్తాడు (రామగిరి): త్వరలో జరగనున్న ఎన్నికల్లో వైసిపిని ఓడిద్దామని మండల కన్వీనర్ సుధాకర్, మారుతిప్రసాద్ పిలుపునిచ్చారు. శనివారం రామగిరి మండలం పాపిరెడ్డిపల్లి, అక్కంపల్లి గ్రామాల్లో బాబు షూరిటీ భవిష్యత్ గ్యారెంటీ, సూపర్ సిక్స్ పథకాల గురించి ఇంటింటా తిరుగుతూ ప్రజలకు వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. టీడీపీ అధికారంలోకి వస్తే ఇప్పుడున్న పథకాలను కూడా కొనసాగిస్తామన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పరంధామ యాదవ్, తెలుగు యువత అధ్యక్షులు లింగా శ్రీధర్ నాయుడు, మాదాపురం శంకర్, ఎస్టీ సెల్ కార్యదర్శి చిత్తరంజన్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

టీడీపీ మేనిఫెస్టోతో వైసీపీలో వణుకు

విశాలాంధ్ర-ఆత్మకూరు: టీడీపీ అధినేత చంద్రబాబు ప్రకటించిన మినీ మేనిఫెస్టోతో వైసీపీలో వనకు పుడుతోందని మండల ఇన్చార్జి ధర్మవరపు బాలాజీ అన్నారు. శనివారం కూడా ఆత్మకూరు ఎస్సీ కాలనీ, జయరాం కాలనీ కుర్లపల్లి గ్రామాలలో టీడీపీ ప్రచార కార్యక్రమం నిర్వహించారు. బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ, సూపర్‌సిక్స్ పథకాలు, మినీ మేనిఫెస్టో, బీసీ డిక్లరేషన్‌ను ప్రజలకు వివరించారు. టీడీపీ, జనసేన, బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఏపీ రాష్ట్రం అన్ని విధాల అభివృద్ధి చెందుతున్నారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో రాష్ట్రం తిరోగమనం బాట పట్టిందన్నారు. త్వరలో జరగనున్న ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటేసి మాజీ మంత్రి పరిటాల సునీత ఎమ్మెల్యేగా గెలిపించి చంద్రబాబును సీఎంగా చేసుకుందామన్నారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ బోయ శ్రీనివాసులు, గుడిపూటి నారాయణస్వామి, వడ్డే నాగేంద్ర, శశాంక్ చౌదరి, బండి పరుశురాం, మాజీ జెడ్పీటీసీ కుళ్లాయప్ప, మాజీ ఎంపీపీ మారెక్క, మాజీ కన్వీనర్లు పాల్గొన్నారు.

సీపీఐ, సీపీఎం, కాంగ్రెస్ పార్టీల కూటమిదే విజయం..

విశాలాంధ్ర-పెనుకొండ : పెనుకొండ పట్టణంలో శనివారం కాంగ్రెస్ పార్టీ హిందూపురం పార్లమెంట్ అభ్య ర్థిత్వాన్ని ఆశిస్తున్న లయన్ ఖాసింఖాన్, పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ సీపీఐ, సీపీఎం ,కాంగ్రెస్ పార్టీలదే విజయమని మా కూటమి ప్రజాస్వామ్య లౌకిక పార్టీలు కలిసి జతకట్టి ఎన్నికలలో పోరాడబోతున్నామని తెలిపారు. పీసీసీ అధ్యక్షురాలు షర్మిలమ్మ నేతృత్వంలోనూ కాంగ్రెస్ బాగా బలపడిందని అటు తెలంగాణలోనూ ఇటు కర్ణాటకలోనూ కాంగ్రెస్ పార్టీలు అధికారంలో ఉన్నాయని, టీడీపీ, వైసీపీ పరిపాలన చూశారని, కాంగ్రెస్ మంచి అజెండాతో ప్రజల ముందుకు వచ్చి ప్రజాసేవ చేయడానికి అలాగే ఆంధ్రప్రదేశ్ అవసరమైన వనరులను తీసుకువచ్చి ప్రత్యేక హోదా పోలవరం నిర్మాణం పూర్తి తదితర అంశాలతో మంచి మేనిఫెస్టో ఏర్పాటు చేసి ప్రజల్లోకి వెళ్తున్నా మని శనివారం నీలకంఠాపురంలో రఘువీరా రెడ్డితో కలిసి చర్చలు జరిపామని, రాబోయే ఎన్నికలలో మంచి అభ్యర్థులను నిర్ణయం చేసుకొని ఎన్నికలలో పోటీ చేసి విజయం సాధించడానికి కృషి చేస్తున్నామని తెలిపారు, తాను కూడా హిందూపురం పార్లమెంటు స్థానాన్ని ఆశిస్తున్నట్లు అలాగే పుట్టపర్తి అసెంబ్లీ స్థానానికి న్యాయవాది లక్ష్మీనారాయణ, బీసీ అభ్యర్థికి మద్దతు ఉన్నట్లు అలాగే కమిటీలో చర్చించి నిర్ణయం తీసుకొని త్వరలోనే అభ్యర్థులను ప్రకటిస్తారని, తెలిపారు. ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఆదరించడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. కార్యక్రమంలో న్యాయవాది లక్ష్మీనారాయణ, టౌన్ కన్వీనర్ నిస్సార అహ్మద్, తలమర్ల ప్రతాపరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ అభ్యర్థిని దీవించండి ...

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండ దర్గాపేట ఉప్పరవాడ ఏడిండ్ల కాలనీ నారాయణమ్మ కాలనీలో శనివారం తెలుగుదేశం పార్టీ అభ్యర్థి సవితమ్మ తరఫున వారి భర్త వెంకటేశ్వరరావు, కార్యకర్తలు కలిసి ఇంటింటా తిరుగుతూ సూపర్ సిక్స్ పథకాలు గురించి, చంద్రబాబు నాయుడు చేసిన అభివృద్ధి గురించి వివరించారు. టీడీపీని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో దాదు, రఘువీర, కన్న, సుబ్రహ్మణ్యం, చంద్రశేఖర్, మైనార్టీ నాయకులు మహిళా నాయకురాలు పాల్గొన్నారు.

పది పరీక్షలను తనిఖీ చేసిన కలెక్టర్

విశాలాంధ్ర-కొత్తచెరువు: కొత్త చెరువు జెడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో జరుగుతున్న పదవ తరగతి పరీక్షలను కలెక్టర్ అరుణ్ బాబు శనివారం పరిశీలించారు. జిల్లావ్యాప్తంగా పరీక్షలు ప్రశాంతంగా నిర్వహిం చాలని, మాస్‌కాపీయింగ్ జరగకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలన్నారు. కాగా జిల్లావ్యాప్తంగా 115 పరీక్షా కేంద్రాలలో 25,779 మంది విద్యార్థులకు గాను 24,456 మంది ఫిజికల్ సైన్స్ పరీక్ష రాశారు. 1323 మంది గైరహాజరయ్యారని, 94.87 శాతం హాజరయ్యారన్నారు. వృత్తి విద్య జిల్లా కోఆర్డినేటర్ లాజర్, డీఈవో మీనాక్షి, ఆర్డిఓ భాగ్యరేఖ, తాహసిల్దార్ కళావతి పాల్గొన్నారు.

వైద్యుల సేవలు మరువరానివి

- ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ నజీర్

విశాలాంధ్ర-ధర్మవరం : ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యులు అందించే సేవలు మరువరానివని, ప్రజల వద్ద మంచి గుర్తింపు లభిస్తుందని ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ నజీర్ తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ఇటీవల సూపరింటెండ్‌గా ఉంటూ బదిలీ అయిన పద్మలత కు అభినందన సమావేశాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథిగా డిసిహెచ్ఎస్ పాల్ రవికుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు, ఏఎన్ఎంలు, సిస్టర్లు, ఆసుపత్రి సిబ్బంది పద్మలత దంపతులను ఘనంగా సత్కరించారు. డాక్టర్ నజీర్ మాట్లాడుతూ అన్ని వృత్తుల కన్నా వైద్య వృత్తి ఎంతో అమూల్యమైనదని, పవిత్రమైనదని, ఆ వృత్తికి పూర్తి దశలో సేవ చేసినప్పుడే వైద్యులందరికీ మంచి గుర్తింపు లభిస్తుందని తెలిపారు. పద్మలత సూపరింటెండెంట్‌గా నాలుగేళ్ల చేసిన సేవలో ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి చెందడంతో పాటు, ఆసుపత్రి సమస్యలు పరిష్కరించడంలో వారు కీలకపాత్ర వహించారని కొనియాడారు. పద్మలత అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రికి అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా బదిలీ అయ్యారని, అక్కడ కూడా వారి సేవలు మంచి గుర్తింపు వచ్చేలా అందించాలని కోరారు. అనంతరం పద్మలత మాట్లాడుతూ తాను ధర్మవరం ప్రభుత్వ ఆసుపత్రిని వైద్యులతో పాటు నర్సులు, ఆఫీసు సిబ్బంది సహాయ సహకారాలతోనే అభివృద్ధి చేయడం జరిగిందని, ప్రతి గుర్తింపు ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బందికే దక్కుతుందని వారు సంతోషాన్ని వ్యక్తం చేశారు.

జగన్ మరోసారి సీఎం కావాలి..

విశాలాంధ్ర-ఉరవకొండ: ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి మరొకసారి సీఎం కావాలని అత్యధిక శాతం ప్రజలు కోరుకుం టు న్నారని వైసీపీ అనంత పార్లమెంట్ అభ్యర్థి శంకరనారాయణ, ఉరవకొండ అసెంబ్లీ వైసీపీ అభ్యర్థి వై.విశ్వేశ్వరరెడ్డి అన్నారు. శనివారం ఉరవకొండలోని ఇందిరానగర్ కాలనీలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ ఐదు సంవత్సరాల కాలంలో నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేశామని,ఉరవకొండ ఎమ్మెల్యేగా పయ్యావుల కేశవ్ ఐదేళ్లలో ప్రజలకు దూరంగా ఉండి మరోసారి మోసపూరితమైన మాటలతో ప్రజల ముందుకు వస్తున్నారని ఎద్దేవా చేశారు.